సమాంతరంగా సంక్షేమం,అభివృద్ధి..!

లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి.నిరంజన్ రెడ్డి

కళ్యాణ లక్ష్మ,షాది ముబారక్,సీఎం,సహాయ నిధి చెక్కులు పొందిన 106 మంది లబ్దిదారులు

దేశంలో తెలంగాణ
కేసీఆర్ నాయకత్వంలో అగ్రస్థానం
384 మందికి కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు
106 మంది లబ్దిదారులకు సిఎం చెక్కులను
పంపిణీ చేసిన మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త : సమాంతరంగా సంక్షేమం,అభివృద్ధి.. కేసీఆర్ నాయకత్వంలో దేశంలో అగ్ర స్థానంలో తెలంగాణ నిలిచిందని రాష్ట్ర వ్యవసాయం శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 384 మందికి కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు,106 మంది లబ్దిదారులకు రూ.42.50 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేసి,వారితో సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ కిట్,కళ్యాణలక్ష్మి,అమ్మవడి,న్యూట్రిషన్ కిట్,ఆసరా ఫించన్లలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని అభిప్రాయ పడ్డారు,సంక్షేమ గురుకుల పాఠశాలలతో విద్యారంగ స్వరూపం,కేసీఆర్ కిట్,నూతన వైద్య కళాశాలలతో వైద్యరంగ స్వరూపం మారిందని కొనియాడారు.తెలంగాణ ఆసుపత్రిలు కాన్పులలో రికార్డులు సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు.మన ఊరు మన బడి కార్యక్రమంతో విద్యారంగ స్వరూపం మారిందని అన్నారు.ఆపన్నులకు అండగా నిలిచేందుకే ముఖ్యమంత్రి సహాయనిధి అని..పేద,మధ్య తరగతి వార్గలకు సర్కారు సాయంతో ఊరట లభించిందని తెలిపారు.తెలంగాణ లో ప్రతి గడపకూ సంక్షేమం,ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగిందని, పనిచేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని..కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలపరచాలని మంత్రి కోరారు.

క్రీడలు శారీరక దృఢత్వానికి తోడ్పడతాయి..

గెలుపు,ఓటములను సమానంగా స్వీకరించాలి
ఉమ్మడి జిల్లా స్థాయి బిసీ గురుకుల పాఠశాలల క్రీడలను ప్రారంభించిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
హాజరైన జడ్పిచైర్మన్ లోక్ నాథ్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త : క్రీడలు శారీరక దృఢత్వానికి తోడ్పడతాయని,క్రీడల్లో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి మండలం చిట్యాల సమీపంలోని గురుకల పాఠశాలలో ఉమ్మడి జిల్లాస్థాయి బీసీ గురుకుల పాఠశాలల క్రీడలను మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జడ్పీచైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డితో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆడబిడ్డలు అందరితో సమానమని,పురుషులతో పాటు వారిని సమానంగా గౌరవించాలన్నారు.ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు అందరూ చదువుకుంటున్నారని అన్నారు.వచ్చే విద్యా సంవత్సరానికి అన్ని సంక్షేమ గురుకుల పాఠశాలలలో సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని,అన్ని గురుకుల పాఠశాలల సొంత భవనాల నిర్మాణానికి కృషిచేస్తానని పేర్కొన్నారు.విద్యార్థుల విద్యా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్,వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, సర్పంచ్ భానుప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

కాగాడాతో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి.నిరంజన్ రెడ్డి

మాట్లాడుతున్న మంత్రి నిరంజన్ రెడ్డి హాజరైన జడ్పి చైర్మన్.లోక్ నాథ్ రెడ్డి

సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

బాధితులకు చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి

వనపర్తి క్రైం,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమ కోసం పనిచేస్తుందని మంద్రి నిరంజన్ రెడ్డి అన్నారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులకు చెక్కులను పంపిణీ చేశారు.వనపర్తి మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన బలమురి శ్రీనివాసులు గౌడ్ గుండె జబ్బుతో బాధపడుతూ చికిత్స పొందుతున్న బాధితునికి రూ.2 లక్షల చెక్కు,జిల్లా కేంద్రంలోని బసవన్న గడ్డకు చెందిన విజయ లక్ష్మికి రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి,మున్సల్ చైర్మన్ గట్టు యాదవ్,వైస్ చైర్మన్ వాకిట శ్రీధర్,జహంగీర్,యోగనందా రెడ్డి,తిరు మల్,నాయకులు శ్రావణ కుమార్,వెంకటేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది...

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నిస్వార్థంగా వినియోగించుకోవాలి : అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,సెప్టెంబర్21 ప్రభాతవార్త:ప్రపంచ గతిని మార్చగల శక్తి ఒక్క ఓటుకే ఉందని, అలాంటి ఆయుధాన్ని వృధా చేసుకోవడం, లేదా ప్రలోభాలకు గురై అమ్ముకోవడం వంటివి చేయడం రాజ్యాంగ విరుద్ధమని నాగర్‌కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటు వినియోగం విశిష్టతపై 18సంవత్సరాలు నిండిన నూతన ఓటర్లు నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట పట్టణాల్లోని డిగ్రీ, ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యార్థులతో జిల్లా స్థాయి నాటక సంస్కృతిక పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ గతిని మార్చగల శక్తి ఒక్క ఓటుకే ఉన్నదని, అలాంటి ఆయుధాన్ని వృధా చేసుకోవడం, లేదా ప్రలోభాలకు గురై అమ్ముకోవడం వంటివి చేయడం రాజ్యాంగ విరుద్ధ, ఒక వ్యక్తి అస్తిత్వాన్ని గుర్తించి, వ్యవస్థ మార్పునకు ఓటు నాంది పలుకుతుందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ వంతు కర్తవ్యంతో ఉన్నత నాయకులను ఎన్నుకొనే విధానమే ఎన్నిక అని చెప్పారు. ప్రతి పౌరుడు తమ ఓటును వినియోగం చేసుకొని సరైన నాయకుడిని ఎన్నుకున్నప్పుడే రాజ్యాంగ పరిరక్షణ జరుగుతుందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు, ఆయన కన్న కలలు నేరవేరుతాయన్నారు.

పురుషులతో పాటు మహిళలకు సమాన ఓటు హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. నాటక ప్రదర్శనలో కొల్లాపూర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటికకు మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి నాగర్‌కర్నూల్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. 3వ బహుమతి నాగర్‌కర్నూల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు గెలుపొందారన్నారు.

ఈ నెల 26న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు పాల్గొంటారన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. పోటీల్లో న్యాయ నిర్ణేతలుగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు గుడిపల్లి నిరంజన్, కృష్ణమోహన్‌లు వ్యవహరించారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి రాంమోహన్‌రావు, డీఈఓ గోవిందరాజులు, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు, ఓటర్లు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

నాటక ప్రదర్శనలో మొదటి బహుమతి గెలుపొందిన కొల్లాపూర్ జట్టుకు సర్టిఫికెట్ అందజేస్తున్న అదనపు కలెక్టర్

అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి..

అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తెలుగు సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జడ్చర్ల స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు అంగన్‌వాడి ఉద్యోగుల సమ్మె 11వ రోజులో భాగంగా డా.బిఆర్ అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి. సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న అంగన్‌వాడి ఉద్యోగులపై నిర్బంధాన్ని ఆపివేయాలని అంగన్‌వాడిలను బెదిరిస్తూ కేంద్రాల తాళాలు పగలకొట్టడం దుర్మార్గమైన చర్య అని నిరవధిక సమ్మెలో ఉంటే ప్రభుత్వం కావాలని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్‌లకు పది లక్షల రూపాయలు, ఐదు లక్షల రూపాయలు, ప్రమాద భీమా 10 లక్షలు అందించాలన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఉద్యోగ విరమణ వయస్సు 65 సంవత్సరాలు కాకుండా 60 సంవత్సరాలు మాత్రమే ఉండాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సరోజ, ప్రభావతి, మహేశ్వరి, రాజ్యలక్ష్మి, కవిత, పద్మ, మాణిక్యమ్మ, రాధ, మణెమ్మ, సుధారాణి, పరమేశ్వరి, నిర్మల, సావిత్రి, లక్ష్మమ్మ, మణెమ్మ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడిలు

అంగన్‌వాడిలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి..

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవిందర్‌రాజ్ డిమాండ్

మక్తల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజు డిమాండ్ చేశారు.సిఐటియు, జెఏసి సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె పిలుపులో భాగంగా గురువారం మక్తల్ మండల కేంద్రంలో అంగన్‌వాడిలు చేస్తున్న 11వ రోజు సమ్మె రిలే నిరాహార దీక్షలో గోవిందర్‌రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని వారిని ఉద్దేశించి మాట్లాడారు. గత 48 సంవత్సరాల నుండి ఐసిడిఎస్‌లో తెలంగాణ రాష్ట్రంలో 70 వేల మంది అంగన్‌వాడి ఉద్యోగులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద ప్రజలకు సేవలందిస్తున్నారని అన్నారు. వీరిని రాష్ట్ర ప్రభుత్వం కట్టు బానిసల్లా వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమదోపిడికి గురి చేస్తుందని వీరిని భేషరతుగా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు, అంగన్‌వాడిలు మంజు ల, నర్సింగమ్మ, సుజాత, అనిత, అనురాధ, రాజేశ్వరి, రాధిక, భాగ్యలక్ష్మి, బసవలింగమ్మ, వెంకటమ్మ, ఉమాదేవి, మణెమ్మ, శ్రీలత, తిరుపతమ్మ, ప్రమీల, పద్మ, విజయలక్ష్మిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

11వ రోజు అంగన్‌వాడిల నిరాహార దీక్ష

గామ స్థాయి నుంచే బీఆర్ఎస్ పార్టీకి పునాదులు..

- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:గ్రామ స్థాయి నుంచే బీఆర్ఎస్ పార్టీకి పునాదులు బలపడుతున్నాయని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొ న్నారు. గ్రామ స్థాయి నుంచే బీఆర్ఎస్ పార్టీని పటిష్ట పర్చడానికి ప్రతి కార్యకర్త సంసిద్ధులుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కల్వకుర్తి పూర్వపు నియోజకవర్గంలోని మాడ్గుల మండలం నాగిళ్ల గ్రామా నికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకు న్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంబడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందని, పేదలను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి కులాల వారిగా అభివృద్ధి పరుస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తాండలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా నిధులను మంజూరు చేయడం విశేషమన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోనే కాదు... భారతదేశంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మేమందరం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

సీఎం కేసీఆర్‌పై మాజీ మంత్రి నాగం సంచలన వ్యాఖ్యలు..

- తల నరుక్కుంటానని చెప్పి ప్రజల తలలు సీఎం తీస్తున్నాడన్న నాగం
- పీఆర్ఎల్ఐఎస్ బాధిత రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే కారణం...
- బాధ్యులపై న్యాయ విచారణకు డిమాండ్
- స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ హస్తం ఉందని ఆరోపించిన మాజీ మంత్రి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:బీఆర్ఎస్ పాలకులు, ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు భూ నిర్వాసితులకు చరిత్రలో ఎరుగని పరిహారం, భూమి కోల్పోయిన వారికి ఇంటికో ఉద్యోగం ఇస్తామని, లేదంటే తల నరుక్కుంటానని నాడు చెప్పి ఇప్పుడు ప్రజల తలలు నరుకుతున్నారని నాగం ఆరోపించారు. ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని నాగం డిమాండ్ చేశారు. బాధ్యులపై తక్షణమే న్యాయపరమైన విచారణకు ఆదేశించాలన్ని ప్రభుత్వాన్ని కోరారు. గురువారం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాగం మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూ సేకరణ అడ్డగోలు దందాగా మారిందని, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులో భూ పరిహారం పనేరుతో ప్రభుత్వ పాలకులు, ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ఆయన ఆరోపించారు. 2013భూ సేకరణ చట్టం ప్రకారం కాకుండా ఇష్టానుసారంగా నష్ట పరిహారం ఇవ్వడం సరికాదన్నారు. ఇచ్చినంత తీసుకోవాలని రైతులను బలవంతపెట్టడం, బెదిరింపులకు గురి చేయడం తగదన్నారు. భూ పరిహారం సముచితంగా అందలేదని నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెరకు చెందిన ఆల్లోజి ఆత్మహత్యకు పాల్పడటం శోచనీయమన్నారు. బాధిత రైతుకు ఎకరాకు రూ.2.04లక్షలు మాత్రమే పరిహారంగా ప్రకటించడం దారుణమని, కాళేశ్వర ప్రాజెక్టు నిర్వాసితులకు ఎకరానికి రూ.12 నుంచి 14లక్షలు ఇచ్చి పాలమూరు బిడ్డలపై వివక్ష చూపడమేమిటని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టు శంకుస్థాపన సమయంలో కేసీఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి లేరని విమరించారు. మృతి చెందిన రైతు అల్లోజి కుటుంబాన్ని గురువారం నాగం పరామర్శించి కుటుంబానికి అండగా నిలుస్తానని, పిల్లల విద్యాభివృద్ధికయ్యే ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. అల్లోజి ఆత్మహత్యలో స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల హస్తం ఉందని నాగం ఆరోపించారు. బీఆర్ఎస్ పాలకుల అరాచక పాలనతో ప్రజలు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, నాయకులు అర్ధం రవి, పాండు, లక్ష్మయ్య, రాములు, సంతోష్‌రావు తదితరులు ఉన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాగం జనార్ధన్‌రెడ్డి

నీతి నిజాయితీ గల వ్యక్తులను ఎన్నుకోవాలి:జిల్లా అదనపు కలెక్టర్

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 21 ప్రభాత వార్త : ఓటుహక్కు వినియోగించుకునే వారు నీతి నిజాయితీ గల వ్యక్తులను ఎన్నుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎంఎఎల్‌డి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాలను నిర్వహించి ప్రజలలో ఓటుహక్కుపై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పవిత్రమైనదని ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమకు నచ్చిన నీతివంతమైన వ్యక్తిని ఎన్నుకోవాలని అన్నారు. ప్రజలలో ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ వీధి నాటకాలు, పాటలు, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించి నట్లు తెలిపారు. ముఖ్యంగా, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు ప్రతిఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ద్వారా మంచి వ్యక్తిని ఎన్నుకుంటే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. వాళ్ల స్థాయి నుండి ఎంతవరకు ఓటర్లు తమ ఓటుహక్కును సరైనపద్ధతిలో వినియోగించుకుని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటుహక్కు వినియోగించుకోవాలని అన్నారు. గ్రామ గ్రామాన విద్యార్థులు ఓటుహక్కు సద్వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంలో కూడా ఓటుహక్కుపై అవగాహన కల్పించాలన్నారు. గతంలో ఎన్నికల కమిషన్ టిఎస్ సేషన్ ఆధ్వర్యంలో ఎన్నికల విధానంలో చాలా మార్పు వచ్చిందని ఇప్పుడు కూడా ఇంకా మార్పు రావాలన్నారు. ఈ సందర్భంగా గద్వాల, ధరూర్, మల్దకల్ ప్రభుత్వ జూనియర్ విద్యార్థినీ, విద్యార్థులు, గట్టు, బీచుపల్లి, వడ్డేపల్లి,అలంపూర్,మానవపాడు,గద్వాల, కెటిదొడ్డి రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలల విద్యార్థులు ప్రదర్శనద్వారా ఓటుహక్కు ఎలా వినియోగించుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడీ రమేష్‌బాబు, నోడల్ అధికారి హృదయరాజు, ఇంఛార్జి కళాశాల ప్రిన్సిపాల్, న్యాయ నిర్ణేతలుగా బిసి వెల్ఫేర్ అధికారి శ్వేతా ప్రియదర్శిని, ఎంప్లాయ్‌మెంట్ అధికారి ప్రియాంక, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

అభివృద్ధి పనులలో జాప్యం ఉండొద్దు..

మిషన్ భగీరథ నీటి సరఫరాలలో ఎలాంటి అంతరాయాలు రావద్దు
అధికారులతో సమీక్ష నిర్వహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

అభివృద్ధి పనుల ప్రగతి క్షేత్రస్థాయిలో సమస్యలపై సమీక్షా నిర్వహించిన మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: అభివృద్ధి పనులలో జాప్యం ఉండొద్దని, ప్రధానంగా మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయాలు రావద్దని రావద్దని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డినిరంజన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 29న రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో గురువారం వనపర్తి కలెక్టరేట్‌లో అభివృద్ధి పనుల ప్రగతి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యల మీద అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో జడ్పీచైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ హాజర య్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బుగ్గపల్లి తండా నుండి మిషన్ భగీరథ నీటి సరఫరా విషయంలో భవిష్యత్తులో ఫిర్యాదులు ఉండొద్దని ఆదేశించారు. కోట్ల రూపాయలు రహదారులు నీటి లీకేజీల మూలంగా దెబ్బ తింటున్నాయని తెలిపారు. జిల్లా కేంద్రంలో మిషన్ భగీరథ ఇంటర్ లింక్స్ వెంటనే పూర్తఇ చేయాలని, చింతల హనుమాన్ రహదారి, గాంధీ చౌక్ నుండి రామాటాకీస్ వరకు ప్యాచ్ వర్క్‌లు వెంటనే పూర్తి కావాలని సూచించారు. జిల్లా కేంద్రానికి మంజూరైన రూ.15 కోట్ల రహదారులను వెంటనే చేపట్టాలని పేర్కొన్నారు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి:ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, తమకు ఇష్టమైన క్రీడారంగంలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. విద్య ద్వారానే వికాసం లభిస్తోందని, విద్యకు సమాజ గమణాన్ని తోడ్పడుతుందన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని 13 గురుకుల పాఠశాల విద్యార్థినులు క్రీడల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్‌కు విద్యార్థినులు మార్చి పాస్ట్ ద్వారా గౌరవ వందనం సమర్పించి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ క్రీడా ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జాతీయ జెండాతో పాటు క్రీడా పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సీఎంగా ఉన్నప్పుడు నల్గొండ జిల్లాలోని సర్వేలో మొట్టమొదటి గురుకులం ప్రారంభమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ తెలంగాణలో 1001 గురుకులాలను ఏర్పాటు చేశారన్నారు. 26వేల ప్రభుత్వ పాఠశాలల్లో 13లక్షలకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారని, గురుకుల విద్యార్థులకు రూ.1.21లక్షలు అందిస్తుందన్నారు.

విద్యపరంగా కల్వకుర్తిని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. కల్వకుర్తి మహాత్మాజ్యోతిబాపూలే బీసీ గురుకులానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు ఉందని, దానికి శ్రమిస్తున్న ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపక బృందాన్ని ఎమ్మెల్యే ప్రశంసించారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన , కౌన్సిలర్లు మనోహర్‌రెడ్డి, నాయకులు నూనె శ్రీనివాస్, భావండ్ల మధు, నాయకులు రాకేష్‌శర్మ, దామోదర్‌రెడ్డి, బన్నె శ్రీధర్, ఆర్ ్సఓ వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సరిత, వెంకటేశ్వర్లు, ఎంజేపీ ఖోఖో కోచ్ శ్రీని వాస్, నా

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ ఆధ్వర్యంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులను శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించి బారీ కేక్ కట్ చేయించి ఎమ్మెల్యేకు ఛైర్మన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మున్సిపల్ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ పార్టీ గద్వాల టౌన్ అధ్యక్షులు, కార్యవర్గం, టౌన్ యూత్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, పార్టీ నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికి ఆదర్శం...

జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్‌జీ

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి సందర్భంగా గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్‌జీ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి తరం పోరాట యోధుడు, తుదిశ్వాస వరకు తెలంగాణకై పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీని స్మరించుకోవడం, తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేసుకోవడమేనన్నారు. నాడు తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర వహించారన్నారు. అనేక సందర్భాల్లో వారు చేసిన సేవలను గుర్తు చేస్తూ, బాపూజీ ఆశయాలను కొనసాగించాలని కోరుతూ నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు గుడిపల్లి నిరంజన్, కృష్ణమోహన్, వెంకటస్వామి, పద్మశాలి సంఘం అధ్యక్షులు రామకృష్ణ, కోశాధికారి నిరంజన్, క్యామ శ్రీరాములు, సామల రాజశేఖర్, మాకం రామాంజనేయులు, పుట్ట రమేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉప్పల ఆర్థిక సహాయం...

కల్వకుర్తి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన నితీష్‌గౌడ్, యోగిలు హైదరాబాద్‌లో ఉన్నత విద్యాభ్యాసం చదువుతున్నారు. నితీష్‌గౌడ్, యోగిల విద్యాభివృద్ధికి ఆర్థిక ఇబ్బందులు తోడవడంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ దృష్టికి మార్చాల గ్రామానికి చెందిన సురేష్ తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన విద్యార్థుల విద్యాభివృద్ధికి అండగా నిలిచారు. ఉప్పల వెంకటేష్ తనయుడు ఉప్పల అచల్ గురువారం నితీష్‌గౌడ్, యోగిలకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున చెక్కులను అందించారు. భవిష్యత్తులో కూడా విద్యాభివృద్ధికి దోహద పడుతానని ఉప్పల అచల్ పేర్కొన్నారు. తండ్రి బాటలో తనయుడు నడవడం పట్ల నియోజకవర్గ ప్రజలు ఉప్పల అచల్‌ను అభినందిస్తున్నారు.

భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో శోభాయాత్ర

మక్తల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలో నల్ల జానమ్మ అవ్వ దేవాలయం నుండి కాడెద్దుల బండిపై బలరాముని చిత్రపటంతో శోభయమానంగా శోభయాత్ర నిర్వహించారు. నల్లజానమ్మ దేవాలయం నుండి వినాయక్‌నగర్, ఆజాద్‌నగర్, బస్టాండ్, రామ్‌లీలా మైదానం చేరుకుని బలరామ చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భారతీయ కిసాన్ సంఘ్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు కావలి వెంకటేష్, జిల్లా సహ కార్యదర్శులు ప్రతాప్‌రెడ్డి, కాలేశ్వర్, మండల అధ్యక్షులు కర్నె శ్రీనివాసులు, తిరుపతి, లింగన్న, సంజీవరెడ్డి, కల్లూరి పెద్ద భీమన్న రైతు సోదరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వర అందుకోవయ్యా మా పూజలు...

కల్వకుర్తి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:ఆదీ దేవుడా విఘ్నేశ్వర... సర్వ సుఖాలను అందించే గణపయ్య...విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వర అందుకోవయ్య మా పూజలు.. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద కొలువు దీరిన గణనాథుడి వద్ద బీఆర్ఎస్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథునికి ఇష్టమైన తీపి వంటకాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నవరాత్రుల్లో ఏ ఒక్క రోజైన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేస్తే ఆయన కృప కుటుంబసభ్యులపై ఉండి కలకాలం సుఖసంతోషాలతో మెలిగే విధంగా చూస్తారని బృంగి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు.అనంతరం ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. నాయకులు చిన్న రాంరెడ్డి, గుమ్మకొండ రాములు, నిర్వాహకులు సంతుయాదవ్, అభినవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శివ ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా మోతిలాల్‌నాయక్

వెల్దండ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా 2వసారి మూడావత్ మోతిలాల్‌నాయక్‌ను నియమిస్తూ పీసీసీ కార్యనిర్వహక కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ద్వారా అందిన ఉత్తర్వులను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణ విడుదల చేసి ప్రకటించారు. ఈ సందర్భంగా మోతిలాల్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా 2వసారి ఎన్నుకున్నందుకు సీడబ్ల్యూసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణలతో పాటు పార్టీ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

కెటిదొడ్డి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెటిదొడ్డి మండల కేంద్ర పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానంచేసి పూలబొకే నోటుపుస్తకాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆర్.ఉరుందు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కె.విష్ణుచిత్తుడు, బిఆర్ఎస్ పార్టీ బి.గోవిందు, డి.వీరన్న, సీరుద్దిన్, ఆర్. వీరన్న, ఈ సత్యన్న,కె. నర్సింహులు, కె.వీరన్న, వీరేష్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

కల్వకుర్తి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని తిమ్మరాశిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి, తిలక్‌నగర్ కాలనీకి చెందిన పబ్బతి కృష్ణయ్యలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందారు. మృతుల కుటుంబాలను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరామర్శించి మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ వెంట మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఎసీఎస్ చైర్మన్ తలసానిజనార్ధన్‌రెడ్డి, నాయకులు మారోజు మధు, పుల్లారెడ్డి, మాజీ వార్డు సభ్యులు మల్లీశ్వరి తదితరులు ఉన్నారు.

నిర్దేశించిన ధరలకే ఎరువులు, మందులు అమ్మాలి..

జిల్లా వ్యవసాయాధికారి గోవిందనాయక్, ఎడిఎ సంగీతలక్ష్మి

రిజిస్టర్‌లను పరిశీలిస్తున్న ఎడిఎ సంగీతలక్ష్మి

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి గోవింద్‌నాయక్

ధరూర్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఎరువులు దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారి గోవింద్‌నాయక్, ఎడిఎ సంగీతలక్ష్మి ఎరువుల దుకాణంలో ఎరువులు అమ్మిన స్టాక్ నిల్వలను పరిశీలించారు. ఎంఓపి కాంప్లెక్స్ ఎరువులు ఎన్ని బస్తాలు ఉన్నాయని రైతులకు వేటి ఆధారంగా ఎరువులు ఇస్తారని దుకాణదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా నిల్వ ఉన్న ఎరువులు ఎన్ని మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ ఉందని అడిగి తెలుసుకున్నారు. యూరియా ఈపాస్ మిషన్ ప్రకారం ఎరువులు అమ్మాలని కోదాడలో ఉన్న ఎరువులు ఈపాస్ మిషన్‌లో ఉన్న ఎరువులు సమానంగా ఉండాలని తెలిపారు. మండలంలో ఎరువుల దుకాణదారులు ప్రభుత్వ ఆదేశాల మేరకే ఎరువులు అమ్మాలని ఎవరైనా ఎరువులు బ్లాక్‌లో అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్, ఈపాస్ మిషన్‌ను పరిశీలించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ధరూర్, కెటిదొడ్డి ఎరువుల దుకాణ యజమానులతో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్క డీలర్ ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారానే విక్రయించాలని అలాగే స్టాక్ రిజిస్టర్ ఎప్పటికప్పుడు మెయింటెన్ చేయాలని సూచించారు. అలాగే అధిక ధరలకు విక్రయించకూడదని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందునాయక్, ఎడిఎ సంగీతలక్ష్మి, కెటిదొడ్డి వ్యవసాయ అధికారి శ్రీలక్ష్మి, ఎఈఓ మాధురి, ధరూర్, కెటిదొడ్డి డీలర్లు పాల్గొన్నారు.

మన్యంకొండలో ముగిసిన శ్రావణమాస పూజలు..

- ఘనంగా పూర్ణాహుతి పూజ
- ముగిసన శాంతిహోమం...

మన్యంకొండలో హోమం నిర్వహిస్తున్న చైర్మన్ అళహరి మధుసూధన్‌కుమార్

దేవరకద్ర, సెప్టెంబరు 21 ప్రభాతవార్త: జిల్లాలోని మన్యకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం రాత్రి శ్రావణమాస పూజలు ఘనంగా ముగిసాయి.దాదాపు నెలరోజులపాటు శ్రావణమాసం సందర్భంగా దేవస్తానంలో వివిధ పూజలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. శ్రావణ మాసంలో సందర్భంగా విశేష దినోత్సవాలలో భక్తులు దేవస్థానానికి భక్తులు అధికసంఖ్యలో తరలి వచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ముందున్న కోనేరులో పుణ్యస్నానాలు అచరించి స్వామివారిని దర్శించుకొని తరించారు. అలాగే దేవస్థానం అనుబంద దేవాలయమైన శివాలయం,దిగువ కొండ వద్దనున్న శ్రీ అలివేలు మంగతాయారు దేవస్తానంలో కూడ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహ్మస్వామి దేవస్థానంలో కూడ భక్తులు పూజలు నిర్వహించారు.విశేష దినోత్సవాలలో పురస్కరించుకొని కొంత మందిభక్తులు వ్రతాలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకొన్నారు. జిల్లా నలు మూలల నుండి భక్తులు అధికసంఖ్యలో తరలిరావడంతో మన్యంకొండ నెల రోజులు పాటు భక్తులతో పులకించి పోయింది. ఈ మాసంలో స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. వివిధ రకరకాల పూలు,అభరణాలతో స్వామి వారికి అలంకరించారు. దీంతో అలంకరణలో స్వామి వారు భక్తకోటికి దర్శనమిచ్చారు.విశేష మాసాన్ని పురస్కరించుకొని మన్యంకొండలో స్వామివారి సన్నిధిలో లక్ష్మీవెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు యం.వెంకటసుబ్బయ్య అధ్వర్యంలో సేవాభారతి ద్వారా ఉదయం నుండి సాయంత్రం వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానానికి వచ్చిన కొన్ని వేల మంది భక్తులు పాల్గొని బోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్తానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రాయకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు,పధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పర్యవేక్షకుడు నిత్యానందచారి,పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

ముగిసన శాంతిహోమం...మన్యంకొండలో నెల రోజులపాటు దేవస్థానంలో నిర్వహించిన శాంతి హోమం పూజాకార్యక్రమం కూడ బుధవారం రాత్రి ముగిసింది.దేవస్థానంలో పురోహితులు సాంప్రదాయరీతిలో ఈ వ్రత వేడుకను నిర్వహించారు. దాదాపు నెల రోజుల పాటు దేవస్థానంలో ఈ పూజలు నిర్వహించారు. అలాగే బుధ,గురు,శుక్రవారాలలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. ప్రతి శనివారం స్వామివారి శేషవాహనసేవ నిర్వహించారు.

104 ప్యాకేజీ కింద ఉన్న మూడో డిస్ట్రిబ్యూటర్ ఛానల్

బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్

రైతులతో మాట్లాడుతున్న గొంగళ్ల రంజిత్‌కుమార్

గద్వాల ప్రతినిధి,సెప్టెంబరు 21 ప్రభాతవార్త:ధరూర్ మండలంలోని 104వ ప్యాకేజీ కింద ఉన్నటువంటి కాపులకుంట్ల సమీపంలోని మూడవ డిస్ట్రిబ్యూటర్ ఛానల్ దగ్గర రైల్వేలైన్ దగ్గర బ్రిడ్జి లేకపోవడంవల్ల చిట్టచివరి ఆయకట్టుకు సాగునీరు అందక నీలహళ్లి,పాతపాలెం,కొత్తపాలెం,తాండ,మిర్జాపురం,అల్లపాడు గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నెట్టెంపాడు ప్రాజెక్టు కింద రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారని గొప్పలు చెప్పుకునే గత, ప్రస్తుత పాలకులు దీనికి సమాధానం చెప్పాలన్నారు. ఇక్కడి ఆరు గ్రామాల రైతులు సొంతంగా చందాలు వేసుకుని మరీ బ్రిడ్జి పైనుండి పైపును ఏర్పాటు చేసుకున్నా కూడా చివరి ఆయకట్టు రైతులకు సాగునీరందక ఇబ్బందులు పడుతున్నారని బ్రిడ్జి నిర్మాణం లేకపోవడం వల్ల పైపుకు సరిపడా తక్కవ నీళ్లు వదులుతున్నారని కావున పాలకులు, అధికారులు స్పందించి ఈ కాల్వ బ్రిడ్జి నిర్మిస్తే ఆరు గ్రామాల రైతులకు సాగునీరు అందుతుందని వెంటనే బ్రిడ్జ నిర్మాణాన్ని చేపట్టి రైతులకు న్యాయం చేయాలని లేకపోతే నడిగడ్డ హక్కుల పోరాట సమితి ముందుండి పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, ఆయా గ్రామాల రైతులు బట్టు రంగస్వామి, సుభాష్, హుసేన్, కుర్వనాగప్ప, కుర్వ ఆంజనేయులు, రఫీ, తిప్పన్న, బోగని వీరప్ప, బుప హన్మంతు, పల్లన్న, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు లవన్న, విష్ణు, ప్రేమ్ రాజ్, లక్ష్మన్న, రంగస్వామి,వెంకట్‌రాములు, గోపాల్, అంజి, భూపతి, సర్వేశ్, దస్తగిరిగౌడ్ పాల్గొన్నారు.

వాడవాడలా పూజలందుకొంటున్న గణనాథులు..

-నైవేధ్యాలు సమర్పించి భక్తుల పూజలు

దేవరకద్ర మండలం గోపన్‌పల్లిలో వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు

దేవరకద్ర,సెప్టెంబరు ప్రభాతవార్త 21: దేవరకద్ర మండలంలోని ఆయాగ్రామాలలో గణనాథులు నిత్యపూజలు అందుకొంటున్నాయి. ప్రతి ఏడాది వినాయచవితి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ వేడుకలను ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో గణనాథులను ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నారు. దేవరకద్రలోని బండగేరిలో వినాయకుడిని ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్తానంలో కూడ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.ఈసందర్భంగా వినాయకుడి మూల విగ్రహాన్ని అలంకరించారు.ఈకార్యక్రమంలో దేవస్థానం పూజారి హరిశంకరశర్మ,చైర్మెన్ కల్వకన్యయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు. స్థానిక పోస్ట్‌ఆఫీస్ దగ్గర,తీగలప్పకట్ట,దళితవాడ, ఆంజనేయస్వామి,చెన్నకేశవస్వామిగుడి,కొత్త బస్టాండు,తాయమ్మవాడ,రైలే స్టేషన్ తదతరప్రాంతాలలో కూడ వినాయకప్రతిస్థాపన కార్యక్రమాలను నిర్వహించి పూజలు నిర్వహించారు. అలాగే మండలంలోని అయా గ్రామాలతో కూడ గణనాథులకు నిత్యపూజలు చేస్తున్నారు.అన్నదానాలు,ప్రసాదపంపిణీ కార్యక్రమాల ను నిర్వహిస్తున్నారు.వినాయక మండపాలను పోటాపోటిగా అలంకరించి ఈ పూజలు చేస్తున్నారు.

11వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

బొడ్డెమ్మలతో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

పానగల్,సెప్టెంబర్21,ప్రభాతవార్త:మండలకేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మె 11వ రోజుకు చేరుకుంది గురువారం మండల పరిధిలోని ఆయా గ్రామాల అంగన్వాడీ మండల కేంద్రానికి చేరుకుని స్థానిక బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీలు అంబేద్కర్‌చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లాసహాయ కార్యదర్శి,సూర్యవంశం రాము మాట్లాడుతూ,న్యాయమైన డిమాండ్ల సాధనకోసం అంగన్వాడి ఉద్యోగులు నిర్వహిస్తున్న పోరాటం 11వ రోజుకు చేరుకున్న ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటుని.రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యమ సమయంలో ఎన్నికల ముందు,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాలను రద్దుచేసి,అందరినీ ప్రభుత్వఉద్యోగులుగా గుర్తిస్తామని ఎన్నికలముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించాలని,అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలన్నారు. బిఎల్ఓ డ్యూటీలను రద్దు చేయాలి,ఉద్యోగ భద్రత కల్పించాలని,డిమాండ్ చేశారు.ప్రమాద బీమా రిటైర్మెంట్ బెనిఫిట్స్,వేతనంలో సగం పెన్షన్స్ నిర్ణయించాలని సమ్మె నోటిసులో ఇచ్చిన 23 రకాల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగ సంఘ అధ్యక్షురాలు శారద నాయకురాలు,అలివేల,మాదవి వరలక్ష్మి,అనురాధ,అమృత,కల్పన,తిరుపతమ్మ,బొజ్జమ్మ,చెన్నమ్మ,రత్నమ్మ,వివిధ గ్రామాల్లో అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్స్ పాల్గొన్నారు.

ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

బాబుజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాలర్పిస్తున్న నాయకులు

వనపర్తి క్రైం,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త : ఆచార్య కొండా లక్ష్మణ్ బాబుజీవర్ధంతిని పురస్కరించుకుని గురువారం బీసీ సమాజ్,అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో యాదవ సంఘం భవనంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సమాజ్ అధ్యక్షుడు సంఘం సూర్యరావు,అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు,తెలంగాణ రైతాంగ పోరాట యోధులు,తెలంగాణఉద్యమ నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు మరువలేని వని కొనియాడారు.పలు పోరాటలు చేసి చట్టసభల్లో బీసీలకు కోసం పలు పోరాటాలు చేశారని.ఎమ్మెల్యేగా ఉండి కూడా బిసి సమాజం కోసం ఆరాటపడుతూ తన జీవితాన్ని ప్రజలకై అంకితం చేసిన మహానీయుడన్నారు.నిజమైన బాపూజీ కొండా లక్ష్మణ్ బాపూ జీ నని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బీసీ సమాజ్ అధ్యక్షులు శ్రీనివాస్ సాగర్,ప్రజా కవి జనజ్వాల,ఎస్సీ మాం టింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు,అడ్వకేట్ రమేష్, పునజ మేడం,అరుణ్,రమేష్,ఆంజనేయులు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బృంగి ఆనంద్‌కుమార్

కల్వకుర్తి,సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:కల్వకుర్తి పట్టణానికి చెందిన రిటైర్డు ఆర్టీసీ డ్రైవర్ నేరటి ప్రేమ్‌కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ గురువారం పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షానవాజ్‌ఖాన్, నాయులు చిన్న పర్వతాలుగౌడ్, రమాకాంత్‌రెడ్డి, పడకంటి వెంకటేష్, శివ తదితరులు ఉన్నారు.

నేడు డోకూర్‌కు ఎమ్మెల్యే ఆల రాక

దేవరకద్ర,సెప్టెంబరు 21 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం డోకూర్‌కు శుక్రవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వస్తున్నట్లు యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్ విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం 10.30లకు జరుగు ఓ కార్యక్రమంలో గ్రామంలోని లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ,షాదిముబారక్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేస్తారన్నారు.కావున ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరుకావాలని ఆమె కోరారు.

శుభకార్యంలో పాల్గొన్న శ్రీకాంత్‌యాదవ్

దేవరకద్ర,సెప్టెంబరు 21 ప్రభాతవార్త: దేవరకద్రలో గురువారం జరిగిన శుభకార్యంలో బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్ పాల్గొన్నారు. స్తానిక గుంతపల్లి నరేశ్ కుమారుడి దోలారోహణం కార్యక్రమానికి శ్రీకాంత్ యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యాదవసంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఈటెల రాజేందర్‌ను కలిసిన జిల్లా ముదిరాజ్ నాయకులు

దేవరకద్ర,సెప్టెంబరు 21 ప్రభాతవార్త: హైద్రాబాద్‌లో బుధవారం రాత్రి బిజేపి చేరికల కమిటి చైర్మెన్ ఈటెల రాజేందర్‌ను జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు కలిశారు.దేవర కద్రకు చెందిన ముదిరాజ్ నాయకుడు రఘువీరవర్మ అధ్వర్యంలో వారంతా మర్యాదపూర్వకంగా ఈటెల రాజేందర్‌ను కలిశారు. జనాభాలో అత్యదికశాతం కలిగిన మురిరాజ్‌లకు వచ్చే ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వాలని వారు ఈటెల రాజేందర్‌ను కోరినట్లు రఘువీరవర్మ తెలిపారు.

కొనసాగుతున్న గణేష్ ఉత్సవాలు

వనపర్తి క్రైం,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త : వినాయక చవితి సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న గణేష్ ఉత్సవాలు.అందులో భాగంగా వనపర్తి పట్టణంలోని 28వ వార్డు సాయి నగర్ కాలనీ,వెంగళరావు పార్క్‌లో ప్రతిష్టించిన వినాయకుడిని బిఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్ కుమార్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి,పట్టణ యువజన నాయకులు పాల్గొన్నారు.

జంగయ్యయాదవ్‌కు ఘన సన్మానం..

వెల్దండ,సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:జీయాగూడ కమేల యాదవ మోండేదార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామానిక

కుమ్మరి నరేందర్‌ను సన్మానించిన మంత్రి

పెబ్బేరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: ఇటీవలే శాలివాహన సంఘం మండల నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కుమ్మారి నరేందర్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శాలువాతో సన్మానించారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పెబ్బేరు మండల శాలివాహన సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని సంఘం బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వపరంగా లబ్ది చేకూరే సంక్షేమ పథకాలు తమ సంఘానికి వర్తింపచేయాలని అధ్యక్షుడు నరేందర్ మంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాము పాల్గొన్నారు.

చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

వెల్దండ, సెప్టెంబర్21 ప్రభాతవార్త: మండల పరిధిలోని మైసమ్మపల్లుతాండలో చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ కమిటీని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా నరసింహ, ఉపాధ్యక్షులుగా గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా పాండు, కార్యదర్శిగా రాము, యూత్ విభాగం అధ్యక్షులుగా ఆర్. రాములనుఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

విద్యార్థిని విద్యాభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ చేయూత

కల్వకుర్తి, సెప్టెంబర్21 ప్రభాతవార్త: కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు పట్టణానికి చెందిన కామల్ల లక్ష్మి ఉన్నత విద్యాభ్యాసానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో...విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి లక్ష్మి విద్యాభివృద్ధికి రూ.35వేల ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. విద్యాభ్యాసంలో ఉన్నతంగా రాణించాలని లక్ష్మికి సూచించారు. లక్ష్మి కుటుంబ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అలరించిన పలకల భజన

పానగల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: మండల కేంద్రంలో పెద్దమ్మ గుడి వద్ద ప్రదర్శించిన గణనాథుని ప్రాంగణంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను చేపట్టారు ముఖ్యంగా ఇతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను చేపట్టారు ముఖ్యంగా ఇతర ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులు పలకల భజనతో పలువురుని ఆకట్టుకుంది అలాగే నృత్య కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు వివిధ ప్రదర్శనలు నిర్వహించాలన్నట్లు నిర్వాహకులు తెలిపారు

గంజాయి ముఠా అరెస్టు : కేసు నమోదు

అడ్డాకుల, సెప్టెంబరు21 ప్రభాతవార్త: అడ్డాకుల మండలం అడ్డాకుల మండల కేంద్రంలోగంజాయిని సరఫరా చేస్తున్న రవిసింగ్, పంజాబ్ నరేష్, అడ్డాకుల ఇద్దరిని పోలీసులు పట్టుకుని కేజీ గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ రామకృష్ణ, ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.

మొబైల్ ఫోన్లలో ఎమర్జెన్సీఅలర్ట్ మెసేజ్లు..ఉలిక్కిపడిన జనాలు

భూత్పూర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: గురువారం మధ్యాహ్నం మొబైల్ ఫోన్లలో పాన్ ఇండియా ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టం వారు నేషనల్ దయాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ కేంద్రం జారీ చేసిన ఎమర్జెన్సీఅలర్ట్ మెసేజ్ కాల్ ఒక్కసారిగా మొబైల్స్‌లో రావడంతో మొబైల్ యూజర్స్ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పెద్ద సౌండ్స్‌తో ఒక్కసారిగా మొబైల్ ఫోన్లలో అలర్ట్ మెసేజ్లు రావడం, వెనువెంటనే ఇదికేవలం అలర్ట్ కోసమేనని భారత టెలికమ్యూనికేషన్ శాఖ పేర్కొనడంతో జనాలు తేరుకున్నారు. జాతీయ విపత్తుల నివారణ సంస్థ ఈ అలర్ట్ మెసేజ్లు పంపినట్లు తెలుస్తోంది. అనుకోకుడా విపత్తులు అంటే భూకంపాలు, సునామి, భయంకర వడిగాలులు, వరదలు వంటివి సంభవించినప్పుటు సామాన్య జనాల్ని అలర్ట్ చేసేందుకే కేంద్రం ఈ పద్ధతిని అనుసరిస్తోందని కేంద్రం పేర్కొంటుంది.

విద్యార్థులు ఆందోళనకు గురికావద్దు

పానగల్, సెప్టెంబర్21, ప్రభాతవార్త: ఎలాంటి సమస్యలు ఎదురైనా విద్యార్థులు మాత్రం ఆందోళనకు గురి కాకూడదని మండల వైద్యాధికారి చిరంజీవి అన్నారు. గురువారం మండల పరిధిలోని మహమ్మదాపూర్ బుసిరెడ్డిపల్లి గ్రామాల్లో ఉన్నత పాఠశాల విద్యార్థులకు. ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మానసిక ఆరోగ్యముపై అవగహన కల్పించారు ఇందులో భాగంగా ప్రతి విద్యార్థి ఎలాంటి మానసిక ఆందోళనలకు గురి కావద్దని జ్ఞాపకశక్తి సమస్యలు, ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు, పరీక్షల భయం, ఒంటరితనం, మానసిక సమస్యలు ఉన్నవారు ధైర్యంగా వాటిని ఇతరులతో పంచుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని అందుకు తోడుగా కేంద్ర ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన టెలి మానస్ క్రింద 14416 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి వారి సమస్యలకు ఉచిత సరైన పరిష్కారం పొంది అమూల్యమైన ప్రాణాలను నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రతిరోజు యోగ, ధ్యాన్యం చేస్తూ ఏకాగ్రత అలవర్చుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి కొండా శ్రీనివాస్ అధికారి బుడ్డమ్మ, కళావతి ఏఎన్ఎంలు శ్రీకాంత్, నిహారక ఎంఎల్ హెచ్‌పీలు ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాలలో చట్టాలపై అవగాహన

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్21, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని రావుస్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు లోక్ ఆదాలత్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ డిపెన్స్ కౌన్సిల్, న్యాయ వాదుల సంఘం ఉపాధ్యక్షులు దేగల కృష్ణయ్య, విద్యార్థులకు సైబర్ నేరాలు, గృహహింస, ఫోక్సో, ర్యాగింగ్, మోటర్ వెహికల్స్ యాక్ట్, తదితర అంశాల పై వివరించి అవగాహన పెంచారు. పలు వర్గాల ప్రజలకు లోకాల ద్వారా ఉచిత న్యాయ సేవలు ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేరారోపణ పై జైలులో మగ్గుతున్న ఖైదీలకు లోకదాలత్ ఆధ్వర్యంలో ప్రత్యేక డిఫెన్స్ కౌన్సిలల్ ఏర్పాటు చేసిందని వివరించారు. అవకాశం ఉన్న పేదలు డిఫెన్స్ కౌన్సిల్ ను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో లోకదాలత్ సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న పలు కార్యక్రమాలతో కూడిన కరఎత్రాలను ప్రదర్శించారు, విద్యార్థులకు వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు రామకుమార్, న్యాయవాది రియాజ్ అహ్మద్, లోక్ ఆదాలత్ సిబ్బంది స్వప్న నరేష్ గౌడ్, అధ్యాపకులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్21, ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ.. ప్రజలందరూ ఆయురోగ్యలతో ఎల్లప్పుడు సంతోషంగా ఉండాలని, వినాయకుని దీవెనలతో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో బ్రిలియంట్ విద్యార్థి

వనపర్తి క్రైం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: వనపర్తి మండల పరిధిలోని బుదారం గ్రామంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గురువారం జిల్లా స్థాయి అండర్ 17 కబడ్డీ క్రీడాపోటీలలో బ్రిలియంట్ పాఠశాలకు చెందిన విద్యార్థి ప్రాణేష్ మంచి నైపుణ్యతను కనబర్చి పతకాన్ని సాధించినట్లు వ్యాయమ ఉపాధ్యాయుడు దయానంద్ తెలిపారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో ప్రాణేష్ తనలో ఉన్న నైపుణ్యాలను ప్రదర్శించి పతకాన్ని సాధించిన విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ అభినందించారు. పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తూ క్రీడలలో రాణించేందుకు కృషి చేస్తున్న వ్యాయమ ఉపాధ్యాయుడు దయానంద్ ను యాజమాన్యం అభినందించారు.

రేషన్‌బియ్యం పట్టివేత: కేసు నమోదు

చిన్నచింతకుంట, సెప్టెంబరు21 ప్రభాతవార్త: మండల పరిధిలోని కురుమూర్తి గ్రామ స్టేజీవద్ద రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న బొలెరో వాహనాన్ని పట్టుకున్నట్లు ఎస్సై ఆర్.శేఖర్ తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాలు వనపర్తి జిల్లా, అమరచింత మండలం, రుక్యనాయక్ తండాకు చెందిన వర్త్య ప్రకాష్‌నాయక్ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా సుమారు 13 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని టిఎస్ 33 టి 2185 నంబర్ గల బొలెరో వాహనంలో తరలిస్తున్నాడన్న సమాచారం మేరకు బుధవారం కురుమూర్తి గ్రామస్టేజీ వద్ద పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ బొలెరో వాహన యజమాని వర్త్య ప్రకాష్ నాయక్‌లపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

పార్లమెంటులో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలి

ఇటిక్యాల, సెప్టెంబరు21 ప్రభాతవార్త: పార్లమెంటులో ఎస్సీ రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని పార్లమెంట్ సమావేశాలు శుక్రవారంతో ముగుస్తుండగా బిజెపి ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజేష్, జయరాజ్ డిమాండ్ చేశారు. ఈనెల 18 నుండి పార్లమెంట్ సమా వేశాలు కొనసాగుతుండగా సమావేశంలో ఎస్సీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పకులు మందకృష్ణ మాదిగ సూచనల మేరకు గురువారం మండల పరిధిలోని జాతీయ రహదారి బీచుపల్లి కృష్ణానది బ్రిడ్జిపై ఎమ్మార్పీఎస్ నాయకులు బైఠాయించి ధర్నా నిర్వహించారు. సమాచారం అందుకున్న ఇటిక్యాల ఎస్సై అశోక్‌బాబు అక్కడికి చేరుకుని ఎమ్మార్పీఎస్ నాయకుల ధర్నా నుండి విరమింపజేశారు. దీంతో రహదారిపై ప్రయాణీకుల వాహ నాలు రోడ్లపై నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజేష్, జయరాజు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలు శుక్రవారంతో ముగుస్తున్నాయని మూడు రోజులకు జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం

జాతీయ రహదారిపై ఎమ్మార్పీఎస్ నాయకుల ధర్నాను వివరింపజేసిన ఎస్సై

చర్చకు తీసుకురావడం లేదని ఉన్న ఒక్కరోజు సమయంలోనైనా బిజెపి ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల బిల్లు పెట్టాలని లేదంటే వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీకితెలంగాణలో పుట్టగతులు ఉండవని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంజనేయులు, శ్రీను, పరశురాం, సంతోష్, నాగరాజు, చెన్నకేశవులు, ఉదయ్, పరశురాం, జీవన్, రమేష్ పాల్గొన్నారు.

జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

ఆలయ కమిటీ నూతన చైర్మన్, డైరెక్టర్‌లను అభినంబిస్తున్న దృశ్యం

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు21 ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీశ్రీ జమ్ములమ్మ అమ్మవారు, పరశురాముడు స్వామివారిని మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ దర్శించుకున్నారు. ముందుగా చైర్మన్‌తో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. దేవాలయ ఆవరణలో ఆలయ ఈఓ పురెందర్ నిర్వాహకుల సమక్షంలో నూతన పాలక మండలి చైర్మన్‌గా మండల చైర్మన్‌గా గాయత్రి సతీష్ 12 మంది సభ్యులు డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్ కేశవ్ ఆలయ కమిటి నూతన చైర్మన్ గాయత్రి సతీష్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయ కమిటి నూతన చైర్మన్ గాయత్రి సతీష్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయ కమిటి నూతన చైర్మన్ గాయత్రి సతీష్‌కు, డైరెక్టర్లకు చైర్మన్ కేశవ్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ కమిటి చైర్మన్ గాయత్రి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు చైర్మన్‌గా అవకాశం కల్పించిన గద్వాల ఎమ్మెల్యేకు, మున్సిపల్ చైర్మన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే, చైర్మన్ నమ్మకాన్ని నిలబెట్టుకుని ప్రతిఏడాది జరగబోయే గద్వాల జాతరనడిగడ్డ ఇలవేల్పు జమ్ములమ్మ జాతర ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ నిత్యం అందుబాటులో ఉంటూ ఆలయ అభివృద్ధికొరకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగరాజు, బిఆర్ఎస్ పార్టీనాయకులు కోటేష్, జానకిరాములు, రంజిత్‌కుమార్, నాగులు యాదవ్, కమ్మరి రాము, వడ్డేకృష్ణ, గోనెగండ్ల జగదీష్, వీరేష్, ఐడియా పరశురామ్, నర్సింహ, ఆచారి, గాంధి, శంకర్, తోటరాములు, రాకేష్, దేవస్థానం నిర్వాహకులు భక్తులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ధరఖాస్తు చేసుకున్న దళితులందరికి తొలి విడతలో ఇండ్లు ఇవ్వాలి

పానగల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: గృహలక్ష్మి పథకం కింద ఇంటికి దరఖాస్తు చేసుకున్న దళితులందరికీతొలి విడతలోనే ఇండ్లను మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీరామ్, మండల కమిటీ సభ్యుడు చిన్న హనుమంతు డిమాండ్ చేశారు. గురువారం పానగల్ మండలం వెంగళాయిపల్లి లో దళితుల ఇండ్లను పరిశీలించారు. గుడిసెలు, రేకుల షెడ్లు ఖాళి స్థలంలోని కొట్టాలు, ఇరుకు గదుల్లో దయనీయ పరిస్థితిని చూసి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్వాతంత్రం వచ్చి 76వ సంవత్సరంలోకి అడుగు పెట్టాక ప్రతి గ్రామంలో ఇల్లు లేని దళితులు పెద్ద సంఖ్యలు ఉన్నారని దీనికి పాలకుల వైపల్యమే కారణమని విమర్శించారు. జిల్లాలోన గృహలక్ష్మికి సుమారు 38 వేల దరఖాస్తులువచ్చాయని, ఇందులో దరఖాస్తు చేసుకున్న ప్రతి దళితుడికి ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి లో దళితులకు 20 శాతం రిజర్వేషన్ ఇచ్చారని దాన్ని పక్కన పెట్టారని కోరారు. యుద్ధ ప్రతిపదికన ఇల్లు మంజూరు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వేలో 22 లక్షల కుటుంబాలకు సొంత ఇల్లు లేవని తేలిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం, ఎన్టీఆర్ పక్కా ఇళ్ల పథకం, కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం, ఇప్పుడు గృహలక్ష్మి పథకం ఇలా పథకాలు ఎన్ని వచ్చినా దళితులకు గూడు బాధ మాత్రం తీరలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఏ గ్రామంలో చూసిన ఎక్కువ మంది దళితులు గుడిసెలు, రేకుల కప్పుల ఇండ్లు, ఒకే ఇంట్లో ఐదారు కుటుంబాలు ఇరుకు గదులు మురికి కూపాల్లో నివసిస్తున్నారని, వెంగలాయపల్లిలోనూ ఆ పరిస్థితి కనిపించిందని వాపోయారు. ఇప్పటికీ ప్రతి గ్రామంలో దళితులే అధికాంగా వలన పోతున్నారన్నారు.

వెంగలయపల్లి గ్రామంలో పర్యటిస్తున్న సిపిఐ నాయకులు

ఇంటికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా గూడు లేని పేదలకు ప్రతి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.లు ఏడు లక్షలతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి లేదన్నారు. ఇప్పుడు గృహలక్ష్మి పథకం తెచ్చి నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు మాత్రమే ఇస్తామని, ఇంటికి మూడు లక్షలు ఇస్తామని చెబతోందన్నారు. పెరిగన ధరలుఏ మూలకు చాలదని కనీసం ఆరు లక్షలు ఇవ్వాలని కోరారు. నియోజకవర్గానికి మూడు వేల ఇళ్ళు ఇస్తే ప్రతి నియోజకవర్గంలో వారు 125 నుంచి 140 గ్రామాలు ఉంటాయని, ఊరికి 30 కూడా రావన్నారు. అధికార పార్టీకి చెందిన వారికే వస్తాయన్న ప్రచారంతో అర్హుల్లో ఆందోళన ఉందని రాజకీయాలకతీతంగా అర్హులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కమిటీ సభ్యులు చిన్న హనుమంతు, మల్లెపు నరసింహ పార్టీ సభ్యులు గృహలక్ష్మి దరఖాదారులు నరసమ్మ బాలమశమ్మ, గోపాల్, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

గణనాథులకు బిజెపి నేతల ప్రత్యేక పూజలు

ఉప్పునుంతల, సెప్టెంబరు21 ప్రభాతవార్త: వినాయక బ్రహ్మోత్సవాలలో భాగంగా గ్రామాలలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుల వద్ద గురువారం బిజెపి నియోజకవర్గ నాయకులు దేవని సతీష్ మాదిగ, శ్రీకాంత్ భీమాలు వేర్వేరు ప్రాంతాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని రాయిచేడ్ గ్రామంలో గణనాథుడు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హనుమాన్‌ను దర్శించుకున్నారు. ఈసందర్భంగా గ్రామ యువకులు గ్రామంలో నూతనంగా హనుమాన్ దేవాలయం నిర్మించుకోవాలని, సహకారం అందించాలని యువకులు సతీష్ మాదిగను కోరగా, స్పందించిన ఆయన పార్టీలకతీతంగా హనుమాన్ దేవాలయం నిర్మిస్తామని కలిసికట్టుగా తన దగ్గరికి వస్తే తనవంతుగా 3 లక్షల వరకు ఆలయ నిర్మాణానికి సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేస్తానని సతీష్‌మాదిగ హామీ ఇవ్వడంతో యువకులు ఆయనను శాలూతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మండల కేంద్రమైన ఉప్పునుంతలలో రజకసంఘం, శాలివాహన సంఘం ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద నియోజకవర్గ బిజెపి నాయకులు శ్రీకాంత్‌భీమా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీకాంత్ భీమాను ఆయా సంఘాల కమిటి సభ్యులు శ్రీకాంత్ భీమాను శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారితో పాటు గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

రైతుబీమా చెక్కు అందజేసిన జడ్పీటిసి

మూసాపేట, సెప్టెంబరు 21 ప్రభాతవార్త: మండల పరిధిలోని జానంపేట గ్రామానికి చెందిన కందూరు బాలయ్య కొన్ని రోజుల క్రితం మరణించారు. రైతుభీమా పథకం ద్వారా ఆయన భార్య సరితకు 5 లక్షల చెక్కును జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, అగ్రికల్చర్ ఏఈఓ శివలీల, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయ కులు బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్ మాట్లాడుతూ సీఎం కెసిఆర్ పాలనలో తెలంగా ణలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్ని వర్గాలకు ప్రభు త్వం అండగా ఉందన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, రైతులు, గర్భిణీలు, శిశువులు, విద్యార్థులు, కిశోర బాలికలు ప్రతి ఒక్కరికి ప్రభుత్వం చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మల్లయ్య, మండల బిసిసెల్‌అధ్యక్షులు కొండయ్య, గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపిటిసి నక్క ఆంజనేయులు, ఉపసర్పంచ్ అనిల్‌రెడ్డి, నాగేష్, గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు బండి కృష్ణయ్య, నాయకులు శివరాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్21, ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రంలోని పుల్గర్ చర్ల గ్రామంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి, పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన కే గంగాధర్ అనారోగ్యం పాలై కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. దీనికోసం సీఎం రిలీఫ్ ఫండ్ 24 వేల రూపాయల చెక్కును గంగాధర్ కు అందజేశారు. అదేవిధంగా ఎం.ఎల్లమ్మ అనే మహిళకు ఆస్పత్రి చికిత్స నిమిత్తం అయిన ఖర్చును సీఎం రిలీఫ్ ఫండ్ 20 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు కార్పొరేట్ ఆసుపత్రి లో అయిన ఖర్చులు పేదలకు ఆర్థిక భారం కాకుండా సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు మంజూరు చేయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి భాస్కర్ రెడ్డి, గాలన్న, రైతుబంధు అధ్యక్షుడు కోదండన్, సుభాష్, పెద్ద బాలస్వామి పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న పెబ్బేరు

◆ముున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ

పెబ్బేరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సహకారం తో పెబ్బేరు పట్టణం దినదిన అభివృద్ధి పథంలో దూసూకుపోతుందని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గత ప్రభుత్వాలు, పాలకులు ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధికు నోచుకోలేదని గ్రామపంచాయతీ నుంచి మున్సిపల్ అయిన తరువాత వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సహాయ సహకరణంతో రోడ్లు వెడల్పు, సెంట్రింగ్ లైటింగ్, స్మశాన వాటిక, వైకుంఠధామం లాంటివి ఎన్నో అభివృద్ధి చేశామని కానీ కొందరు పనికట్టుకొని వనపర్తి రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోయిన వారి వద్దకు వెళ్లి లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని. అలాంటి వారి మాటలు నమ్మదని ఇల్లును కోల్పోయిన వారికోసం బడల్ బెడ్ రూములు సిద్ధంగా ఉన్నాయని త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. వైస్ చైర్మన్ కర్రెస్వామి మాట్లాడుతూ...ఎవరు ఏ పార్టీలో ఉన్న పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ పదవులు గాని రాజకీయాలు గాని శాశ్వతం కాదని మనం చేసే అభివృద్ధి శాశ్వతమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పార్వతి, సుమతి, గోపిబాబు, నాయకులుమేకలఎల్లయ్య యాదవ్ పాల్గొన్నారు.

కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకై పనిచేద్దాం

◆బిజెపి రాష్ట్ర నాయకులు దేవరకద్ర బాలన్న

చిన్నచింతకుంట, సెప్టెంబరు21 ప్రభాతవార్త: స్వాతంత్ర సమంయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకై యువత పని చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు దేవరకద్ర బాలన్న పిలుపునిచ్చారు. గురువారం కొత్తకోటలోని ఆయన స్వగృహంలో తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్మరి స్తూ, నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్రోద్యమంలోనూ చురుకుగా పాత్ర పోషించారన్నారు. నిఖార్సయిన తెలంగాణ వాది, తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలి వేసిన నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త అని కొనియాడారు. ఈ దుర్మార్గపు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత వారి రజాకార్ల పాలనకు తెలంగాణ అమరవీరుల ఆత్మ ఘోషిస్తుందని దుయ్యబట్టారు. రాబోయే బిజెపి ప్రభుత్వంలో తెలంగా ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యారావు, ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ శ్రీనివాస్‌సాగర్, బిజెపి నాయకులు రమేష్, శివ, భరత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పిస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు దేవరకద్ర బాలన్న

అంగన్‌వాడిలపై నిర్బంధం

వినాయకుడిని దర్శించుకుంటున్న కార్పోరేటర్ సింధు దంపతులు

లంబోదరుడిని దర్శించుకున్న కార్పోరేటర్ దంపతులు

రామచంద్రాపురం, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో కొలువుదీరిన గజాననుడిని కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి దర్శించుకున్నారు. ఫెన్సింగ్ ఏరియాలో కొండల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కార్పోరేటర్ దంపతులు పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. అంతకు ముందు మండపంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా కార్పోరేటర్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

ఎల్ఓసిని అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

న్యాల్‌కల్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: మండలంలోని గంగ్వార్ గ్రామానికి చెందిన ఎన్ శామప్ప అనారోగ్యంతో అవస్థలు పడుతున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మెరుగైన చికిత్స అందుకునేందుకు 2లక్షల 50వేల రూపాయల ఎల్ఓసి చెక్కును గురువారం అందచేశారు. జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు బాధిత కుటుంబ సభ్యులకు రెండున్నర లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేశారు. చెక్కును అందుకున్న శామప్ప కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, అందుకు సహకరించిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

23న జిల్లా పరిషత్ సమావేశం

సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: ఈ నెల 23వ తారీఖున జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 23న ఉదయం 11 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి పూర్తి వివరాలతో సమావేశానికి విధిగా హాజరు కావాలని సీఈఓ ఎల్లయ్య సూచించారు.

ములుగులో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

కొండ లక్ష్మణ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నీరజ ప్రభాకర్

ములుగు, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త): స్వాతంత్ర్య సమరయోధుడు మరియు తెలంగాణ ఉద్యమ యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతిని గురువారం ములుగులోని కొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ బి.నీరజా ప్రభాకర్ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగాలు, సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధికారులు డాక్టర్ ఎ.కిరణ్‌కుమార్, డాక్టర్ డి.విజయ, డాక్టర్ ఎం.రాజశేఖర్, డాక్టర్ నటరాజన్, శ్రీనివాసన్, బి.నాగేశ్వరరెడ్డితో పాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఒకేషనల్ ఉపాధ్యాయులకు 30 శాతం పిఆర్సి అమలు

నాగల్‌గిద్ద, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: మోడల్ స్కూల్‌లో ఒకేషనల్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న టీచర్లకు 30శాతం పిఆర్సి అమలు చేసేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపినట్లు ఒకేషనల్ టీచర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంజమ్ శివకుమార్ పేర్కొన్నారు. పిఆర్సి అమలుకు సహకరించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కమలాకర్ రావు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పిఎంటిఏ రాష్ట్ర అధ్య క్షులు జగదీష్‌లకు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బుగుడాల ఆశన్న, టిఎస్ఎంఎస్ మోర్గి ప్రిన్సిపాల్ రమేష్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

చాణక్య అవార్డు అందుకున్న పిఆర్ఓ మిథాలి

సంగారెడ్డి మున్సిపాలిటి సెప్టెంబరు 21,ప్రభాతవార్త: సంగారెడ్డి సమీపంలోని ఐఐటిహైదరాబాద్‌లో పిఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న విథాలి ప్రతిష్టాత్మకమైన చాణక్య అవార్డును అందుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉనికి ఉన్న ప్రఖ్యాత ప్రోఫోషనల్‌బాడి పబ్లిక్‌రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(పిఆర్‌సిఐ) ద్వారా ఈఆవార్డును అందుకున్నారు. గురువారం న్యూఢిల్లీలోని సివిల్ సర్వీసెస్ ఆఫీసర్స్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన 17వ గ్లోబల్ కమ్యూనికేషన్ కాన్‌క్లేవ్‌లో డిఫెన్స్ పార్లమెంటరీ కమిటి గౌరవఅధ్యక్షులు జుయల్ ఓరమ్ మిథాలికి అవార్డు అందజేశారు.అమే ఈఅవార్డును అందుకోవడం రెండవసారి. మిథాలి చాణక్యఅవార్డు అందుకోవడం పట్ల ఐఐటిహైదరాబాద్ డైరెక్టర్ బిఎస్ మూర్తి హర్షం వ్యక్తచేశారు.

వినాయక మండపాల వద్ద అన్నదానం

పాపన్నపేట, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పాపన్నపేటలో నెహ్రూ చౌరస్తాలో నవ యువసేన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లంబోదరుడి మండపానికి చేరుకున్న భక్తులోస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రసాదం(అన్నదానం) స్వీకరించారు. యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఆసుపత్రికి చెందిన డాక్టర్ సాయి చైతన్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలకు యువజన సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.

మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

మర్కుక్, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త): మర్కుక్ గ్రామానికి చెందిన సుర్వి విజయ అనారోగ్యం కారణంగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్‌భాస్కర్ మృతురాలి కుటుంబాన్ని పరా మర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపద ఉన్నా వారికి అండగా ఉంటామని సర్పంచ్ భాస్కర్ తెలిపారు. ఆయనతో నాయకులు ఆంజనేయులు, శ్రీనివాస్, రవి, నవీన్, రాజు తదితరులు ఉన్నారు.

విద్యకోసం మహీంద్రా సారథి అభియాన్ స్కాలర్‌షిప్

ఈ డ్రైవర్స్ దినోత్సవాన మహీంద్రాగ్రూప్‌లో భాగమైన మహీంద్రా ట్రక్ అండ్ బస్ డివిజన్ ట్రక్ డ్రైవర్ల కుమార్తెలకు మహీంద్రా సారథి అభియాన్ ద్వారా స్కాలర్‌షిప్‌లను ప్రధానం చేయనుంది. ప్రాజెక్ట్ మహీంద్రా సారథి అభియాన్ ఉన్నత విద్య కోసం వారి హక్కుకు మద్దతు ఇవ్వడం ద్వారా ఈ బాలికల జీవితాలను మార్చడానికి చిన్న సహకారం అందించడానికి కట్టుబడిఉంది.ఎంపికైన అభ్యర్థులకు రూ.10,000 స్కాలర్‌షిప్‌తోపాటు వారి విజయానికి గుర్తింపుగా ధృవీకరణ పత్రంతో సత్కరిస్తుంది.

బిఆర్ఎస్ హయాంలోనే పల్లెల్లో ప్రగతి

జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి

చౌటకూరు, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పల్లెలు ప్రగతితో ముందుకు సాగుతున్నాయని జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌లు అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు చైర్మన్, ఎమ్మెల్యేలు భూమి పూజలు చేసి పనులకు శ్రీకారం చుట్టారు. సందర్భంగా చైర్మన్, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గుంతల మయంగా రోడ్లను దశల వారిగా సిమెంట్, బీటి రోడ్లుగా మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. జిల్లా పరిషత్ నిధులతో పాటు ఎమ్మెల్యే నిధులతో గ్రామాలు అభివృద్ధితో రూపు రేఖలు మారిపోయాయన్నారు. స్థానిక సంస్థలకు అందుబాటులో ఉన్న నిధులతో గ్రామాల్లో మురుగు కాల్వలు, రోడ్లు, విద్యుత్, తాగునీటి సరపరా లాంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని శివంపేట, వెంకటకిష్టాపూర్, తాడ్దాని పల్లి గ్రామాలకు పలు అభివృద్ధి పనుల కోసం 80లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు వారు వివరించారు. శివంపేటలో వడ్డెర కాలనీలో సీసీ రోడ్డు, కమ్యూనిటీ భవనం, కురుమ భవనం, ఎస్సీ కమ్యూనిటీ భవనాల ప్రహరి గోడ నిర్మాణానికి 35 లక్షలు, వెంకట కిష్టాపూర్‌లో సీసీ రోడ్లకు 25 లక్షలు, తాడ్దానిపల్లిలో ఎంజీ ఎన్ఆర్ఈజిఎస్‌లో 20లక్షల నూతన పంచాయితీ భవన నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమాలు నిర్వ హించామన్నారు. అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స అందుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ నేత ఎల్ వీరారెడ్డిని ఎమ్మె ల్యే చంటి క్రాంతి కిరణ్ పరామర్శించారు. కార్యక్రమం లో ఎంపిపి అధ్యక్షురాలు పట్లోళ్ల చైతన్య విజయ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గాజజుల వీరేందర్, సొసైటీ వైస్ చైర్మన్ పట్లోళ్ల ప్రభాకర్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు అలీం, బిఆర్ఎస్ నాయకులు నాగులపల్లి శ్రీహరి, దేవుని గోపాల్, మిర్యాల రాములు, అశోక్, సంతోష్, ఏర్పుల రాజేందర్, చంద్రయ్య, ప్రభు లింగం గౌడ్, తుంగె ఆనంతి, మల్లేశం పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేల దృశ్యం

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నరోత్తం

అభివృద్ధికి ఆమడ దూరంలో మండలం

-సమస్యలు పరిష్కరించాలని సభ్యుల డిమాండ్

-ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నరోత్తంకు సన్మానం

న్యాల్‌కల్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని మండల సభ్యులు విచారం వ్యక్తం చేశారు. గురువారం ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబందించిన వివరాలను సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా మెటల్‌కుంట సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి పాటర్ రాజు మాట్లాడుతూ ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించినా చికిత్స కోసం మండల ప్రజలు జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి వెళితే సిబ్బంది చులకన చేసి మాట్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో విద్యుత్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి దాపురించిందని సభ్యులు విద్యుత్ ఏఈ అర్జున్ దృష్టికి తెచ్చారు. ఆయా గ్రామాల్లోని రోడ్డు బురదమయంగా మారాయని, కంకర తేలి ప్రయాణానికి సంకటంగా మారిన రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు గౌసోద్దిన్, ఎంపిఓ సురేష్, ఇన్‌చార్జి తహసీల్దార్ రాజిరెడ్డి, ఎంఈఓ మారుఇ రాథోడ్, ఆయా శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎంపిపిపై చర్యలకు జర్నలిస్టుల డిమాండ్

-తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన విలేఖరులు

న్యాల్‌కల్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: జిల్లాలోని అల్లాదుర్గం మండల విలేఖరి వీరేందర్‌పై దాడి చేసిన ఎంపిపి అధ్యక్షులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల వలేఖరులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని రెవిన్యూ కార్యాలయంలో ఇంచార్జి తహసీల్దార్ రాజిరెడ్డికి విలేఖరులు వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా మండల విలేఖరులు మాట్లాడుతూ విలేఖరుల రాసిన వార్తలు తప్పయితే ఖండనలు ఇవ్వాలని, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని కాని భౌతికంగా దాడులు చేస్తే ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసినట్లు కాదా అని ప్రశ్నించారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు చట్టాన్ని ఉల్లంగిస్తే ఎలా అని మండిపడ్డారు. విలేఖరిపై దాడి చేసిన ఎంపిపిపై కఠిన చర్యలు తీసుకోవాలని విలేఖరులు డిమాండ్ చేశారు.

గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పటాన్చెరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : తొలి, మలిదశ ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి కొనయాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని బాపూజీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మూడు తరాలపాటు అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. జాతికి వారు చేసిన సేవలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమన్నత లక్ష్యంతో పటాన్చెరులో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన అదృష్టం తనకు దక్కిందన్నారు. బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ ప్రభాకర్, ఏఎంసీ చైర్మెన్ విజయ్‌కుమార్, కార్పోరేటర్ మెట్టుకుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ అశోక్, పద్మశాలి సంఘం చైర్మెన్ రాజమల్లయ్య, అధ్యక్షులు రమేష్, రఘురాములు, సోమ శ్రీను, పట్టణ నాయకులు, కార్యకర్తలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

కాటన్ మార్కెట్ పనులను పర్యవేక్షించిన ఏఎంసి చైర్మన్

గజ్వేల్, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త): గజ్వేల్ పట్టణంలోని ఔటర్ రింగ్‌రోడ్డు పక్కన ప్రభుత్వం నూతనంగా నిర్మిస్తున్న పత్తి మార్కెట్ పనులను గురువారం గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు చేతులమీదుగా కాటన్ మార్కెట్ ప్రారంభించడానికి త్వరితగతిన పనులు పూర్తి చేస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని రైతుల అవసరాలకనుగుణంగా పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పండించే పత్తి దేశంలోకెల్లా అత్యంత నాణ్యమైనదిగా గుర్తింపు ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పత్తికి మంచి మార్కెట్ రావడానికి అవసరమైన చర్యలు తీసుకుందని, రాష్ట్రం ఏర్పడక ముందు జిన్నింగ్ మిల్లుల సంఖ్య తక్కువగా ఉండేదని, వాటి సంఖ్య పెంచేలా చర్యలు తీసుకుంటుం దన్నారు. పత్తి పంట ఎక్కువగా పండే ప్రాంతాల్లో జిన్నింగ్ మిల్లుల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు లాభసాటి పంటలను పండించే విధంగా తెలంగాణ రాష్ట్రంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయన వెంట మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, రాజు తదితరులు ఉన్నారు.

మార్కెట్‌ను పరిశీలిస్తున్న మాదాసు శ్రీనివాస్

భూ సమస్యల పరిష్కార కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మార్వో

భూ సమస్యలపై ప్రత్యేక కేంద్రం ఏర్పాటు : తహసీల్దార్

గుమ్మడిదల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : గుమ్మడిదల మండల కేంద్రంలోని తాసిల్దార్ ఆవరణంలో భూమ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో గంగాభవాని మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని ఆర్డివో ఆదేశాల ప్రకారం ప్రత్యేక సెల్ ఏర్పాట్లు జరిగిందని రైతులు మండలంలోని ఎవరికైనా భూ సమస్యలపై సందేశాలు ఉన్న పట్టాదారు పాస్‌బుక్‌లో తప్పు పడిన, సరిచేయుటకు ఈ కేంద్రం ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు. రైతులందరూ ఉపయోగించుకోవాలని సూచించారు.డిప్యూటీ ఎమ్మార్వో కర్ణాకర్‌రావు, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా బిల్లు ఆమోదం దేశానికే గర్వకారణ

గుమ్మడిదల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : మహిళ రిజర్వేషన్ బిల్లు నారీ శక్తి వందన్ అధినియమ్ లోక్ సభలో ఆమోదం పొందడం పై మైత్రీ ఫౌండేషన్ చైర్మెన్ చెన్నంశెట్టి ఉదయకుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లుతో మహిళలు రాజకీయ రంగంలో ముందుటారని, దేశాభివృద్ధిలో తమవంతు పాత్రను పోషిస్తారని అతను తెలిపారు. మహిళా బిల్లు ఆమోదం దేశానికే గర్వకారణం అన్నారు. ఈ బిల్లును ఏఐఎంఐఎం వెతిరేకించడం చాలా బాధాకరం అని ఆ పార్టీ ఎప్పుడు మహిళ సాధికారిత కోరుకోదని మహిళలను వంటింటికే పరిమితం చేయాలని చూస్తందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా భారత ప్రధాని నరేంద్రమోదీకి మరియు మహిళ బిల్లుకు ఆమోదం తెలిపిన పార్లమెంటు సభ్యులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

రెవెన్యూ డివిజన్ సాధనకు బహుజనులు ఏకం కావాలి

దీక్షలో కూర్చున్న బీఎస్పీ జిల్లా నాయకులు,కొమ్మూరి రాకేష్‌రెడ్డి

చేర్యాల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం బహుజనులు ఏకమై రెవెన్యూ డివిజన్ సాధించేంతవరకు పోరాటం కొనసాగించాలని బీఎస్పీ జనగామ జిల్లా అధ్యక్షులు బస్వగల్ల సిద్దయ్య కోరారు. గురువారం జేఏసి ఆధ్వర్యంలో చేర్యాల పాత బస్టాండ్ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 11వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో బహుజన సమాజ పార్టీ బీఎస్పీ నాయకులు ధూళిమిట్ట మండల అధ్యక్షుడు గుండె ఉదయ్ కుమార్, చేర్యాల మండల కార్యదర్శి మెరుగు రమేష్, చేర్యాల పట్టణ అధ్యక్షుడు రామగళ్ళ శ్రావణ్, ముస్త్యాల రాజేష్, బస్వగల్ల నవీన్, కొండ్ర మల్లేష్, భూమిగారి మధుకర్, మల్లిగారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నా రు. సంఘీభావం తెలిపిన వారు సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి అందె అశోక్, జేఏసి మండల నాయకులు మిట్టపల్లి నారా యణరెడ్డి, కొంగరి వెంకటేమావో, బిజ్జ రాము, చంద శ్రీకాంత్ అంబటి అంజయ్య, మంద మల్లారెడ్డి, కురారం బాలనర్సయ్య, బండకింది అరుణ్‌కుమార్, కూరెళ్ళ యా దగిరి, కాశెట్టి ఆంజనేయులు, పచ్చిమడ్ల వెంకటయ్య, అంబాల రాములు, మ్యాక యాదయ్య తదితరులు ఉన్నారు.

సంఘీభావం తెలిపిన కొమ్మూరి కుమారుడు

చేర్యాల రిలే నిరాహార దీక్షలకు మాజీ ఎమ్మెల్యేకొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కుమారుడు కొమ్మూరి రాకేష్‌రెడ్డి గురువారం దీక్ష స్థలానికి చేరుకుని సంఘీభావం తెలిపారు. రెవెన్యూ డివిజన్ అయ్యేంత వరకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపార్లు.

చెరుకు రైతులకు బకాయి బిల్లుల పంపిణీ

జహీరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోని ట్రైడెంట్ చక్కర కర్మాగారానికి చెరుకు తోలిన రైతులకు పడ్డ బిల్లు బకాయిలను గురువారం రైతుల బ్యాంకు ఖాతాలో క్రెడిట్ చేసినట్లు కర్మాగార యాజమానులు రాంనాథ్, కిజర్ యాపైలు తెలిపారు. రైతులకు 9 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాల్సి ఉండగా గురువారం 6 కోట్ల రూపాయలను రైతులకు చెల్లించినట్లు, మిగిలిన 3 కోట్ల రూపాయలను రైతులకు చేసిన హామి మేరకు గడువులోగా చెల్లిస్తామన్నారు. నవంబర్ 10 నుంచి కర్మాగారంలో చెరుకును గానుగా డించేందుకు తగు ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయన్నారు. ఈ మారు చెరుకును సరఫరా చేసిన రైతులకు సకాలంలో బిల్లులను అందిస్తామన్నారు. రైతులు కర్మాగార అభ్యున్నతికి తమ వంతు సహకారం అందించాలన్నారు.

అభివృద్ధి పనులకు కార్పోరేటర్ భూమి పూజలు

రామచంద్రాపురం, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రజకులకు సంక్షేమ పథకాలు అందుకుంటున్నారని కార్పోరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ పేర్కొన్నారు. గురువారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో హిందూ స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన దోబీఘాట్ చుట్టూ ప్రహారి గోడ పనులను కార్పోరేటర్ పుష్పనగేష్ పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంబించారు. స్మశాన వాటిలో ఏర్పాటు చేస్తున్న సుందరీకరణ పనుల్లో భాగంగా నిర్మించిన సిసి రోడ్డును కార్పోరేటర్ పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు సిఎం మల్లేష్, చాకలి నర్సింహా, మంగలి మాణయ్య, కిరణ్ గౌడ్, ప్రీతీ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, శేఖర్ గౌడ్, మంగలి ప్రభు, రవి, నర్సింహాగౌడ్, కుమార్, రవి, రాజక, నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న కార్పోరేటర్ పుష్పనగేష్

సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

ఝరాసంగం, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యం రాచయ్యస్వామి అందచేశారు. సిగోదావరికి 3లక్షలు, జి శాంతమ్మకు 7వేలు, బి రమేష్‌కు 19వేల ఎల్ఓసి చెక్కులను అందించినట్లు రాచయ్యస్వామి పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎజాజ్ బాబ, ఆత్మ మకిటి డైరెక్టర్ సంగమేశ్వర్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణలో పాల్గొన్న పీఠాధిపతులు

ఝరాసంగం, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: మధ్య ప్రదేశ్‌లోని ఓంకారేశ్వర్‌లో గురువారం నిర్వహించిన 108 అడుగుల శ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యుల విగ్రహావిష్కరణలో మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు 108 వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ (అప్పగారు), డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్‌లు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరయినట్లు డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు దత్తగిరి ఆశ్రమ వివరాలను వెల్లడించినట్లు పేర్కొన్నారు. ఓ మారూ ఆశ్రమాన్ని దర్శించుకోనున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు ఆశ్రమ పీఠాధిపతులు పేర్కొన్నారు.

గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ

గొర్రెల పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ ఎంపీపీ

గుమ్మడిదల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : గుమ్మడిదల మండల కేంద్రంలోని గొల్ల కురుమలకు ప్రభుత్వ పథకం లోని బాగంగా స్థానిక ఎంపీపీ సభ్య ప్రవీణ, జడ్పీటీసీ కుమార్‌గౌడ్ చేతుల మీదుగా అనంతరం గ్రామానికి 24 యూనిట్లు కునుకుంట గ్రామానికి ఆర్ యూనిట్లు మంజూరై వారి చేతుల మీదుగా పథకం లబ్దిదారులకు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కులవృత్తుల వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ముందుస్తుగా ఆలోచన చేసి జీవనోపాధి కల్పించడంలో దేశంలోనే